**గల్ఫ్ ప్రాంతంలోని ఇంధన మౌలిక సదుపాయాల పై దాడులకు సంబంధించిన మీడియా ప్రశ్నలకు అధికారిక ప్రతినిధి ప్రతిస్పందన**

మార్చి 19, 2026

గడచిన రోజుల్లో గల్ఫ్ ప్రాంతంలోని ఇంధన మౌలిక సదుపాయాల పై జరిగిన దాడులకు సంబంధించిన మీడియా ప్రశ్నలకు సమాధానంగా, అధికార ప్రతినిధి శ్రీ రణధీర్ జైస్వాల్ ఇలా సమాధానమిచ్చారు:

ఆ ప్రాంతంలోని ఇంధన మౌలిక సదుపాయాలతో సహా పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడాన్ని నివారించాలని భారతదేశం గతంలో పిలుపునిచ్చింది. అందువల్ల ఆ ప్రాంతంలోని వివిధ ప్రదేశాలలోని ఇంధన మౌలిక సదుపాయాల పై ఇటీవల జరిగిన దాడులు ఎంతో భాధాకరం మరియు మొత్తం ప్రపంచంలో ఇప్పటికే ఉన్న అనిశ్చిత ఇంధన పరిస్థితిని మరింత అస్థిరంగా మారుస్తాయి. అటువంటి దాడులు ఆమోదయోగ్యం కావు మరియు తక్షణమే నిలిపివేయాలి.

న్యూఢిల్లీ

మార్చి 19, 2026